RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే QUICK TODAY

గురువారం 23 ఏప్రిల్ 2026

quicktodaynews.com



# ఆర్టీసీ సమ్మెకు టీఆర్పీ సంపూర్ణ మద్దతు

## కార్మికులకు అండగా టీఆర్పీ జనగామ జిల్లా నాయకులు



**జనగామ, ఏప్రిల్ 22(క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన సమ్మెకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ తన సంపూర్ణ మద్దతును ప్రకటించింది. జనగామ డిపో వద్ద కొనసాగుతున్న కార్మికుల నిరసనలో పార్టీ జిల్లా నాయకులు పాల్గొని సంఘీభావం తెలిపారు. అదేవిధంగా జనగామ డిపో వద్ద జరిగిన సమ్మెలో జిల్లా నాయకులు భారీ సంఖ్యలో పాల్గొని కార్మికులకు అండగా నిలిచారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కట్ల సదానందం మాట్లాడుతూ. ఏళ్ల తరబడి ప్రజలకు సేవలందిస్తున్న ఆర్టీసీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించడం దురదృష్టకరమని విమర్శించారు. కార్మికుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిగణనలోకి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని, ఇందులో టీఆర్పీపార్టీ ఎప్పుడూ ముందుండి నడిపిస్తుందని స్పష్టం చేశారు. ప్రభుత్వం మొండివైఖరి వీడి, తక్షణమే కార్మికులతో చర్చలు జరపాలని, సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. హక్కుల కోసం పోరాడుతున్న ప్రతి కార్మికుడికి తెలంగాణ రాజ్యాధికార పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జిట్టబోయిన నరేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉదరి సతీష్ ముదిరాజ్, జిల్లా మైనార్టీ అధ్యక్షులు బబ్బులు మరియు యూత్ నియోజకవర్గ అధ్యక్షులు బోడా రమేష్, యూత్ మండల అధ్యక్షులు ముక్క విష్ణువర్ధన్, జలీల్ పాషా,అంజత్ పాషా, పాషా తదితరులు పాల్గొన్నారు.



# అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు గ్రహీతగా మంగళంపల్లి రాజు

## జనగామ కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ప్రకటన

**జనగామ, ఏప్రిల్ 22(క్విక్ టుడే న్యూస్):** జనగామ జిల్లాలోని ప్రముఖ కవులు , కళాకారులు కలసి ఏర్పాటు చేసిన కవులు కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఇచ్చే ప్రతిష్టాత్మక 'అబ్దుల్ నబీ సాబ్ స్మారక అవార్డు' ను ఈ ఏడాది యువ నాయకుడు, సామాజిక కార్యకర్త మంగళంపల్లి రాజుకు ప్రకటించినట్లు ఫౌండేషన్ వ్యవస్థాపకులు, హైకోర్టు న్యాయవాది మహమ్మద్ సాదిక్ అలీ ఒక ప్రకటనలో తెలిపారు. స్వాతంత్ర్య సమరకాలంలో రజాకార్ల అరాచకాలను ఎదిరించి ప్రాణత్యాగం చేసిన మహమ్మద్ అబ్దుల్ నబీ సాబ్ త్యాగాన్ని స్మరిస్తూ, సామాజిక రంగంలో విశేష కృషి చేసిన వారికి ఈ అవార్డును ప్రదానం చేయడం జరుగుతోంది. అబ్దుల్ నబీ సాబ్ కుటుంబం తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిందని, వారి వారసత్వాన్ని గౌరవించడమే ఈ అవార్డు ముఖ్య ఉద్దేశమని సాదిక్ అలీ పేర్కొన్నారు. ఈ ఏడాది అవార్డుకు ఎంపికైన మంగళంపల్లి రాజు 2007 నుండి తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చురుకుగా పాల్గొన్నారు. 2009 మలిదశ ఉద్యమంలో విద్యార్థి జేఏసీ నాయకుడిగా పోరాడి అనేకసార్లు జైలు శిక్ష అనుభవించారు. 2015లో 'సేవ్ జనగామ' ఆధ్వర్యంలో జనగామ జిల్లా సాధన కోసం నిరంతర పోరాటం చేసి, జిల్లా ఏర్పాటులో కీలక పాత్ర పోషించారు.ప్రస్తుతం సోషల్ వాయిస్ ఫౌండేషన్ ద్వారా మద్యపాన నిషేధం, పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ రహిత సమాజం మరియు బాలల హక్కుల కోసం కృషి చేస్తున్నారు. మంగళంపల్లి రాజు చేసిన సామాజిక సేవలను గుర్తించి, సాదిక్ ఫౌండేషన్ ఈ గౌరవాన్ని ఆయనకు అందజేస్తోంది. త్వరలో జరగనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఈ అవార్డును ప్రదానం చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ అవార్డులు ఆదివారం రోజున ప్రదానం చేసినప్పటికీ ఆ రోజున మంగళంపల్లి రాజు అందుబాటులో లేనందున కవులు కళాకారుల ఐక్య వేదిక కార్యాలయంలో నిన్న కల్నల్ డాక్టర్ బిక్షపతి చేతులమీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కవులు కళాకారుల ఐక్య వేదిక అధ్యక్షులు ప్రజా గాయకుడు జి కృష్ణ, ప్రధాన కార్యదర్శి పెట్లోజు సోమేశ్వర చారి, కోశాధికారి నరసింహ చారి, సభ్యులు సదానందం, సాయి, మనోజ్ కుమార్, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఉప్పల్ డిపో ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా సిపిఐ పార్టీ నాయకులు

**మేడిపల్లి, ఏప్రిల్22 (క్విక్ టుడే న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కార్మికులకు చేస్తున్నటువంటి సమ్మెకు మద్దతుగా ఈరోజు మేడిపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి రచ్చ కిషన్ ఆధ్వర్యంలో జీూజ ఆర్టీసీ కార్మికులకు మద్దతుగా నిలవడం జరిగినది. రచ్చ కిషన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ు+ూ=ుజ) కార్మికులు ఈరోజు నుండి నిరవధిక సమ్మెకు దిగారు. జాయింట్ యాక్షన్ కమిటీ (జీూజ) మార్చి 13న సమ్మె నోటీసు ఇచ్చిన 41 రోజుల తర్వాత, ప్రభుత్వం స్పందించకపోవడంతో ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింది. కార్మికుల యొక్క డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను ఆర్టీసీ కార్మికులకు నెరవేర్చాలని మరియు కార్మికులు ముఖ్యంగా --- 2021 వేతన సవరణ 30% ఫిట్‌మెంట్‌తో అమలు, ప్రభుత్వ ఉద్యోగులతో సమానత, పెండింగ్ బకాయిలు--పదవీ విరమణ ప్రయోజనాల చెల్లింపు, డ్రైవర్లు--కండక్టర్ల ఔట్‌సోర్సింగ్ నిలిపివేత, 2019 సమ్మె కేసుల ఉపసంహరణ, సస్పెండ్ అయిన కార్మికుల పునఃస్థాపన, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం అనే డిమాండ్లతో పోరాటం చేస్తున్నారు. కావున వారి డిమాండ్ల నెరవేర్చాలని వారి డిమాండ్ లో నెరవేరేవరకు సిపిఐ పార్టీ వెన్నంటే ఉండి సమ్మెలో వారికి పూర్తిగా మద్దతుగా ఉంటూ పోరాటం వారితో ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పుట్ట లక్ష్మణ్ ఏఐటీయూసీ డిప్యూటీ కార్యదర్శి దండు రమేష్, సిపిఐ పార్టీ మండల కార్యదర్శి సిహెచ్ మాధవి, బీసీ సంఘం జిల్లా నాయకురాలు కే ప్రమీల, బి కే యం య మండల కార్యదర్శి ఉ అధ్యక్షులు కే మహాలక్ష్మి భూతం ఐలయ్య, మండల కౌన్సిల్ సభ్యురాలు ఏ రమాతార, సిపిఐ పార్టీ నాయకులు గణేష్, ఇస్తారి. తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

